క్లుప్తంగా

అమ్మవారికి వెండి నేత్రాలు బహూకరణ



అమ్మవారికి బహూకరించిన వెండి నేత్రాలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 11వ డివిజన్‌లో గల మైసమ్మ అమ్మవారి దేవాలయంలోని అమ్మవారికి శుక్రవారం ప్రశాంతి ఆస్పత్రి అధినేత కె.లక్ష్మణ్ వెండి నేత్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పొంగులేటి పర్యటన



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నగరంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు మండపాల్లో జరిగిన శుభకార్యాలకు హాజరై పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలు అందజేశారు. పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, బొర్రా రాజశేఖర్, డాక్టర్ కోటా రాంబాబు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, భీమనాథుల అశోక్ రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, కంభంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఎయిర్‌టెల్ నరసింహారావు, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

చరిత్రకు సన్మానం



సన్మానించి మెమెంటో అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన నగరంలోని ముస్తఫానగర్‌కు చెందిన డాక్టర్ అద్దెపల్లి చరిత్రను కాకతీయ యునివర్సిటీ అధికారులు, ప్రొఫెసర్లు శుక్రవారం సన్మానించారు. యూనివర్సిటీ వివిధ విభాగాల నుంచి 2022 నుంచి 2023 మధ్య కాలంలో పరిశోధనలు పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీలను యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

కోటపాడులో బలగం సినిమా ప్రదర్శన

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు లో శుక్రవారం బలగం సినిమాను శివాలయం గ్రౌండ్ వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాతుల రమణ సుధాకర్ మాట్లాడుతూ.. మానవ సంబంధాలను పెంచేలా ఉన్న ఈ సినిమాను అందరూ చూడాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	బలగం
సాయిరాం	రుద్రుడు
ఆదిత్య	శాకుంతలమ్
శ్రీనివాస	రావణాసుర
సుందర్	విడుదల

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	36		10
కాకర	44	చుక్కకూర	2
సొర కాయ	16		10
బీర	50	తోటకూర	2
దొండ	20		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	76		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		15
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	30		15
క్యాప్సికం	56	- ఖమ్మం గాంధీచౌక్	

దార్శనికుడు అంబేడ్కర్..



ఖమ్మం మామిళ్లగూడెం: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ఘనంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, పలు పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి అంబేడ్కర్ అందించిన సేవలను పలువురు కొనియాడి, ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు అంబేడ్కర్ వేషధారణలతో నాటకాలు ప్రదర్శించారు. - సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంక్రైం: పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద పోలీస్ అధికారులు



ఖమ్మంసహకారనగర్: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తదితరులు



ఖమ్మంసహకారనగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో.. నివాళులర్పిస్తున్న నాయకులు



కామేపల్లి మండలం కొత్తలింగాలలో.. నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ సంక్షేమ శాఖ బాలుర ఏ వసతిగృహంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో..



తిరుమలాయపాలెం: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మంలీగల్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. పూలమాల వేస్తున్న దృశ్యం



నేలకొండపల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



ఖమ్మం మామిళ్లగూడెం: జెడ్పీ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



ఖమ్మంసహకారనగర్: కవిత మెమోరియల్ డిగ్రీ, పీజీ కళాశాలలో..



ఖమ్మం మామిళ్లగూడెం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



ఖమ్మం వైరారోడ్: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: బాలరక్షా భవన్‌లో సీడబ్ల్యూసీ, చైల్డ్‌లైన్ ప్రతినిధుల నివాళి



కూసుమంచి: గైగోళ్లపల్లిలో..



ఖమ్మం వైద్యవిభాగం: మాట్లాడుతున్న మెడికల్ సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు



రఘునాథపాలెం: చిమ్మపుడిలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ గుత్తా రవి తదితరులు



ఖమ్మంసహకారనగర్: టీపీటీఎఫ్ కార్యాలయంలో.. పూలమాల వేస్తున్న దృశ్యం



ఖమ్మంఅర్బన్: బంజారా భవన్‌లో నివాళులర్పిస్తున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో..



తిరుమలాయపాలెం: నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, తదితరులు

దౌర్జన్య రాజకీయానికి పరాకాష్ట రేణుకాచౌదరి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి రాజకీయమంతా అసభ్య సంస్కృతి, దౌర్జన్యానికి పరాకాష్టగా నిలుస్తోందని మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఏఎంసీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేయర్, చైర్‌పర్సన్ మాట్లాడుతూ రెండు సార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా వ్యవహరించిన రేణుకాచౌదరి టికెట్లు అమ్ముకోవడం, ఆత్మహత్యలకు ప్రేరేపించడం, కుటుంబాలను రోడ్డున పడవేయడం తప్ప జిల్లాకు చేసిందేమీ లేదని ఆరోపించారు. చీమలపాడు ఘటనలో బాధితులకు తమ పార్టీ, ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లా రోజ్‌లీనా, రుద్రాగాని శ్రీదేవి, తోట ఉమారాణి, ప్రశాంత లక్ష్మి, చిరుమామిళ్ల లక్ష్మి, రమాదేవి, మందడపు లక్ష్మి, పైడిపల్లి రోహిణి, దాదే అమృతమ్మ, గోళ్ల చంద్రకళ, మోతారపు శ్రావణి, కమల, శిరీష, రాధ, నాయకురాలు శోభారాణి, షకీనా తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల సత్యాగ్రహ సభకు తరలిన నేతలు



సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి(కారేపల్లి): ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష్యపూరిత చర్యలను అడ్డుకొనేందుకు, రాహుల్‌కు అండగా ఉండేందుకు మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ సభకు జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య నేతృత్వంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ధనవంతులకు దేశసంపదను దోచిపెడుతుందని, నిలదీసిన వారిపై కక్షసాధింపు చర్యలు చేపడుతుందన్నారు. కేసులకు భయపడేది లేదని, బీజేపీ ప్రభుత్వం అవినీతిని బయటపడతామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో నాయకులు మాలోత్ శంకర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ సత్యం, భూక్య హరి, బానోత్ చిన్నా, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, వీరబాబు తదితరులు ఉన్నారు.

రైతుల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ

కూసుమంచి: చేగొమ్మ సహకార సంఘం సభ్యులైన ఇద్దరు రైతులు వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందగా వారి కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను శుక్రవారం సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ అందజేశారు. చేగొమ్మకు చెందిన అంబాల భాస్కర్, దేవునితండాకు చెందిన భూక్యా వెంకన్న అనే రైతులు మృతిచెందగా వారికి సహకార సంఘం ద్వారా జీఎల్ఐసీ బీమా కింద ఒక్కొక్కరికి రూ.50వేలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కులను మృతుల భార్యలు అంబాల నాగమణి, భూక్యా పద్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మల్లీడు వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, గోపగాని ముత్తేషం, గుండు గురుస్వామితో పాటు సీఈఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ శేఖర్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంఅర్బన్/ఖమ్మంవ్యవసాయం: ఖమ్మంలోని ఖానాపురం పారిశ్రామిక ప్రాంతంలోని సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బల్లేపల్లి ఏఈ భాస్కర్ తెలిపారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పారిశ్రామిక ప్రాంతం, జయనగర్ కాలనీ, బల్లేపల్లి, పాండురంగాపురం, అమరావతినగర్, విద్యానగర్ కాలనీ, కైకొండాయిగూడెం, గణేష్ టౌన్‌షిప్, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, ఇల్లెందు క్రాస్ రోడ్డులోని సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు వైరారోడ్, కవిరాజ్‌నగర్, బైపాస్ రోడ్, వీడీవోస్ కాలనీ, బ్యాంక్ కాలనీ, కోర్టు ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్-3 ఏఈ బి.తావుర్యా తెలిపారు. ఇంకా నగరంలోని టేకులపల్లి, మమతరోడ్డులోని సబ్‌స్టేషన్ల నిర్వహణ దృష్ట్యా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు మమతరోడ్డు, గొల్లగూడెం రోడ్డు, అల్లీపురం, కొత్తగూడెం, చైతన్యనగర్, టేకులపల్లి, ఖానాపురం, టేకులపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం, వైఎస్ఆర్ నగర్ , గోపాలపురం పారిశ్రామిక ప్రాంతం, వెలుగుమట్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని అర్బన్ ఏఈ అశోక్ తెలిపారు.అదేవిధంగా ఖమ్మంలోని 33 కేవీ రామాలయం సబ్‌స్టేషన్ పరిధిలోని రామాలయం ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతులు దృష్ట్యా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-5 ఏఈ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్ బజార్, కస్బా బజార్, వల్లాల వారి వీధి, షాదీ ఖానా ఏరియా, స్టేషన్ రోడ్, బొమ్మన సెంటర్, శాంతి లాడ్జ్ ఏరియా, వినోద థియేటర్ ప్రాంతం, పాత మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతం, ఖిలా, శుక్రవారపు పేట, బ్రాహ్మణ బజార్, రిక్కా బజార్, చర్చి కాంపౌండ్ ఏరియా, రామకృష్ణానగర్, సుగ్గలవారి తోట, మేదర బజార్, అమ్మ భవాని దేవాలయం రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

వరి కోతలు ముమ్మరం!



ధాన్యం కాంటా వేస్తున్న కూలీలు

పూర్తిస్థాయిలో ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- ధాన్యం ఆరబోతకు కల్లాలు కరువు
- రోడ్లపైనే ఎండబెడుతున్న వైనం
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



జక్కేపల్లిలో రోడ్ల పక్కన ధాన్యం ఆరబెడుతున్న రైతులు

కూసుమంచి: మండలంలో యాసంగిలో సాగుచేసిన వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఈ ఏడు మండలంలో 22,079 ఎకరాల్లో వరి సాగు చేయగా.. ఇప్పటి వరకు 50 శాతం మేర వరి కోతలు పూర్తికావొచ్చాయి. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవటంతో దళారులను ఆశ్రయిస్తున్నారు. గత ఏడాది డీసీఎంఎస్, పీఏసీఎస్, డీఆర్‌డీఏల ఆధ్వర్యాన 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ప్రారంభం కాని కేంద్రాలు..

వరి కోతలు ముమ్మరంగా సాగుతుండగా.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించనేలేదు. ప్రకృతి వైపరీత్యాలతో ఎప్పుడ ఏం జరుగుతుందోనని రైతాంగం వీలైనంత త్వరగా తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఆరాటపడుతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం వెంటనే కేంద్రాలు ప్రారంభిస్తే వచ్చిన ధాన్యం వచ్చినట్లు కేంద్రాలకు తరలించి రైతులు మద్దతు ధరకు తమ పంటను అమ్ముకునే వీలుంటుంది.

కల్లాలు లేక ఇక్కట్లు..

ఇక వరి కోతలు ముమ్మరం అవుతుండగా రైతులకు కల్లాలు లేక తమ ధాన్యాన్ని రహదారులు, చేలసమీపంలో బండలు, రహదారుల వెంట ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు కలుగటమే కాకుండా పలు ప్రమాదాలకు గురికావాల్సి వస్తోంది. కొనుగోలు కేంద్రాలు త్వరగా తెరిస్తే ఇటువంటి సమస్యలను అరికట్టవచ్చు.

ఇబ్బంది లేకుండా చూడాలి..



యాసంగిలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం అమ్ముకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ప్రకృతి విపత్తులతో రైతులు నష్టపోక ముందే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టాలి.

- బిక్కసాని గంగాధర్, రైతు సంఘం నాయకుడు

రహదారిపైనే ఆరబెడుతున్నాం..



వరి కోతలు పూర్తయి ధాన్యం చేతికొచ్చింది. మా ఊరిలో కొనుగోలు కేంద్రం ఇంకా ప్రారంభం కాలేదు. రహదారిపైనే ధాన్యం ఆరబెట్టుకుంటున్నాం. త్వరగా కేంద్రాన్ని తెరిస్తే మా ఇబ్బందులు పోతాయి.

- ఈగలపాటి జనార్థన్, రైతు, జక్కేపల్లి